




# ఈకాలం

THE HONEST TELUGU DAILY








శనివారం 14-03-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :135 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల


## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




- స్టాక్ మార్కెట్లో బ్లాక్ ఫ్రైడే.. ఒక్కరోజే రూ. 10 లక్షల కోట్లు ఆవిరి!
- 1470 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్, 488 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి, మెటల్ షేర్లు భారీగా పతనం

## పానిక్ బుకింగ్స్ వద్దు

- దేశంలో వంటగ్యాస్ కొరత లేదు
- ప్రజలు ఆందోళన చెందొద్దని కేంద్ర





# కాంగ్రెస్ అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే

- రెండు రోజుల అసోం పర్యటనలో ప్రధాని మోదీ
- రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- మూడు కొత్త రైలు సర్వీసులకు జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ

ఈశాన్య రాష్ట్రాల్లో శాశ్వతంగా శాంతిస్థాపనకు బీజేపీ చర్యలు చేపట్టిందని, కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వివిధ ఒప్పందాలు చేసుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు గతంలో ఈశాన్య రాష్ట్రాల్లో వినిపించేవని, కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక ఇక్కడి పరిస్థితి మారిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అసోం రాష్ట్రం శాంతి, అభివృద్ధిలలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. అసోంలోని కోక్రఝర్ జిల్లాలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువహటి నుంచి ప్రధాని మోదీ వర్చువల్గా ప్రసంగించారు. కోక్రఝర్లో జరిగే సభకు మోదీ వెళ్లాల్సి ఉండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగింది. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా భారత జాతీయ భద్రతను కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలోకి నెడుతోందని మోదీ విమర్శించారు.

## గందరగోళం వద్దు, కావలసినంత ఉంది
# గ్యాస్ సరఫరాపై అపోహలు పడకండి



- ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు చర్యలు కఠినంగా ఉంటాయి
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చేయండి
- గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి
- కలెక్టర్లు,ఎస్.పిలు, పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

## మాజీ డీజీపీ హెచ్ దొర
# కన్నుమూత



- అనారోగ్యంతో చికిత్స పొందుతూ నిమ్స్ తుదిశ్వాస
- నక్సలిజంపై కఠిన చర్యల్లో కీలక పాత్ర
- గ్రేహౌండ్స్ దళాన్ని బలోపేతం చేసిన అధికారిగా గుర్తింపు



## మూసీకి 20 టీఎంసీల
# గోదావరి జలాలు

మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు."నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం.మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టాం. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం.

## గ్యాస్ సిలిండర్ల పంపిణీలో
# ఇబ్బందులు వద్దు



రాష్ట్రంలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, వంట గ్యాస్ వినియోగదారులకు పంపిణీలో ప్రస్తుత పరిస్థితులపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై విభాగం అధికారులతో సీఎస్ కే. రామకృష్ణారావు సమీక్ష చేశారు.

## హైదరాబాద్కు మరో 3 కొత్త
# రెగ్యులర్ రైలు సర్వీసులు

- హర్షం వ్యక్తం చేసిన కిషన్ రెడ్డి
- ప్రధాని, రైల్వేశాఖ మంత్రికి ధన్యవాదములు తెలిపిన కేంద్ర మంత్రి



పెరుగుతున్న జనాభా, ఆయా మార్గాలలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా భారతీయ రైల్వే నూతన రైలు సర్వీసులను ప్రారంభిస్తూ ఉంటుంది. అందులో భాగంగా 2014 నుంచి ఇప్పటివరకు గత 12 సంవత్సరాల కాలంలో హైదరాబాద్ కేంద్రంగా భారతీయ రైల్వే 91 కొత్త రైలు సర్వీసులను ప్రారంభించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. ఈ రైళ్లన్నీ కూడా జంటనగరాల పరిధిలోని రైల్వేస్టేషన్ల నుంచే (హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి టర్మినల్) ప్రారంభమవుతున్నాయని, కొత్త సర్వీసుల ప్రారంభంతో పాటుగా.. ఇప్పటికే నడుస్తున్న రైలు సర్వీసుల్లో.. పాత కోచ్ లను ఆధునీకరించి ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి కూడా భారతీయ రైల్వే నిరంతరం కృషి చేస్తోందన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధానికి శాఖల సమన్వయం అవసరం. అడిషనల్ కలెక్టర్ పాండు



యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలతో జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌తో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ,యువత మాదకద్రవ్యాల రవాణా చేసినా, వినియోగించినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కావొద్దని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.అర్బన్, రూరల్ అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, డ్రగ్స్ వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు పటిష్టమైన నిఘాతో పని చేయాలన్నారు. సమావేశంలో డ్రగ్స్ నిరోధానికి వివిధ కళాశాలలు, వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సెన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డీడబ్ల్యువో, డీసీహెచ్ఎస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో జమాతే ఇస్లామిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా జమాతే ఇస్లామిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, 17వ వార్డు కౌన్సిలర్ మేఘారాణి సైలాన్ పాల్గొని ఉపవాస విరమణ చేసి ఇఫ్తార్ విందులో భాగమయ్యారు. వారు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మతసామరస్యాన్ని, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం పాల్గొన్న వారందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, ముస్లిం మత పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.. స్వయంగా పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



పెబ్బేరు పట్టణాన్ని వ్యాధి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని 4 వార్డులో నిర్వహించిన 'డ్రై డే' కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.వార్డు పర్యటనలో భాగంగా చైర్మన్ మున్సిపల్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇళ్ల ముందు నిల్వ ఉన్న నీటి కుండీలను,పాత టైర్లను పరిశీలించి,వాటిలో ఉన్న నీటిని పారబోయించారు.కొన్ని చోట్ల డ్రైనేజీలు సరిగ్గా లేకపోవడంపై మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నీటి నిలువ వల్ల దోమలు ప్రబలి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.వారంలో ఒక రోజును 'డ్రై డే'గా పాటించి, ఇంట్లోని కూలర్లు,పూల కుండీలు, ఇతర నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేసుకోవాలి" అని సూచించారు. ఖాళీ ప్లాట్లలో చెత్తాచెదారం వేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఆరిఫ్,కౌన్సిలర్ జమ్మలమ్మ, దాసరి పెద్దరాముడు,జిల్లా ఐవైసీ సెక్రటరీ శివ కుమార్,కాలనీ వాసులుమహేష్,హరిశంకర్,నరేష్ రెడ్డి,మహమ్మద్,మహిళా సంఘం సభ్యులు శ్యామలమ్మ, విజయలక్ష్మి,అనూష పారిశుధ్య విభాగం అధికారులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

60

# షెడ్యూల్డ్ కులాల ఆర్థిక అభివృద్ధికి 409 యూనిట్ల లక్ష్యం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులముల కార్యాచరణ ప్రణాళిక 2025-26లో భాగంగా సంగారెడ్డి జిల్లాకు బ్యాంకు సంబంధిత స్వయం ఉపాధి పథకాల కింద 409 యూనిట్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందుకు రూ.821.00 లక్షల ఆర్థిక సహాయం అందించనుండగా, జిల్లాలోని 409 కుటుంబాలకు ఈ పథకాల ద్వారా లబ్ధి చేకూరనుంది.ఈ పథకాల ద్వారా లబ్ధిదారులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా లక్ష్యాలు ద్విచక్ర వాహనాలు - 257 యూనిట్లు మూడు చక్రాల వాహనాలు (సరుకు/ప్రయాణికుల రవాణా) - 125 యూనిట్లు సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ సంబంధిత పరికరాలు - 27 యూనిట్లు మొత్తం - 409 యూనిట్లు అర్హతలు కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000 లోపు పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 లోపు ఉండాలి.రవాణా పథకాల కోసం 01.07.2025 నాటికి 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. వ్యవసాయ ఆధారిత పథకాల కోసం 01.07.2025 నాటికి 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి.సోలార్ యూనిట్ పథకం కోసం కనీసం 2 ఎకరాల భూమి ఉండాలి.బోరుబావిలో నీరు ఉండాలి. ఆధార్ కార్డు,రేషన్ కార్డు ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవా ద్వారా) కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తీసినది) శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాల కోసం) పట్టాదారు పాస్ పుస్తకం



(వ్యవసాయ పథకాల కోసం) బోరుబావిలో నీరు ఉన్నట్లు పంచాయతీ కార్యదర్శి ధృవీకరణ (సోలార్ యూనిట్ కోసం) సదరం సర్టిఫికెట్ (దివ్యాంగులకు) పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో జతపరచాలన్నారు ద్విచక్ర వాహనాల పథకంలో వంటి సేవల్లో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కలెక్టర్ తెలిపారు.ఇతర నిబంధనలు ఒక కుటుంబంలో ఐదేళ్లలో ఒకరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరు చేస్తారనీ,దళిత బంధు పథకం లబ్ధిదారులు అర్హులు కారనీ తెలిపారు.నైపుణ్యం, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందనీ,రవాణా పథకాల కోసం డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి.మొత్తం లక్ష్యంలో దివ్యాంగులకు 5%, మహిళలకు 33?% కేటాయింపు ఉంటుందన్నారు.అర్హులైన అభ్యర్థులు 17.03.2026 నుండి 24.03.2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.దరఖాస్తులు వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తును డౌన్‌లోడ్‌ఆ కులాల అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి జిల్లా

**సంగారెడ్డి జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన, అమలు పై రాష్ట్ర, జిల్లా స్థాయి వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమన్వయ సన్నాహాక సమావేశం.**

సంగారెడ్డి రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ వ్యవస్థను అమలు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన, అమలు పై రాష్ట్ర, జిల్లా స్థాయి వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమన్వయ సన్నాహాక సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంగారెడ్డి జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో, ప్రాజెక్టు అమలు విధానం, ముందస్తు ఏర్పాట్లు, అవసరమైన సాంకేతిక సదుపాయాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తు, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టు అమలులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని మొత్తం 64 ప్రభుత్వ వైద్యశాలల్లో (జీజీహెచ్-1, ఏరియా ఆసుపత్రులు-4, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు-5, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు-4, ప్రైమరీ హెల్త్ సెంటర్లు-31, బస్తీ దవాఖానాలు-19) సేవలు పొందేందుకు వచ్చే ప్రతి రోగికి సంబంధించిన పూర్తి ఆరోగ్య వివరాలతో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించి డిజిటల్ హెల్త్ కార్డు జారీ చేయడానికి కసరత్తును ప్రారంభించాలని మంత్రి ఆరోగ్యశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.రోగి ఆసుపత్రికి వచ్చిన మొదటి దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్, ఫార్మసీ వంటి అన్ని విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా అవసరమైన ఐటీ సదుపాయాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మంత్రి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సూచించారు.డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా రోగి పూర్తి వైద్య చరిత్ర డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండటం వల్ల వైద్యులు తక్షణమే సరైన చికిత్స అందించడానికి సౌలభ్యం కలుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న ఎన్‌సీడీ, కమ్యూనికేబుల్ డిసీజెస్, ఎంసిహెచ్, చైల్డ్ హెల్త్ సేవలు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి అవసరమైతే రిఫరల్ సిస్టమ్ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని



చెప్పారు.సంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్న ఈ పైలెట్ ప్రాజెక్టును అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ హెల్త్ కార్డు అమలు కోసం సంగారెడ్డి జిల్లాలో చేపట్టే ఈ పైలెట్ ప్రాజెక్టు ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టు రూపకల్పనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డి.ఆర్.డి.ఓ., ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తదితరులు పాల్గొన్నారు.

67

## మధు జీ జన్మదిన్ ముబారక్...

**నీలం మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే...**
**ఢిల్లీలో ఖర్గే ఆశీస్సులు తీసుకున్న నీలం మధు ముదిరాజ్**

బీసీ ల రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులపై చర్చించిన ఖర్గే.. ప్రజల్లోకి పార్టీ కార్యక్రమాలు మరింత బలంగా తీసుకెళ్లండి..కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ మీకు ఎల్లవేళలా ఉంటుంది..మధుజీ జన్మదిన ముబారక్ అంటూ ఏఐసిసి అధ్యక్షులు



మల్లికార్జున ఖర్గే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 14న తన జన్మదినాన్ని పురస్కరించుకొని సాయంత్రం నీలం మధు ముదిరాజ్ ఢిల్లీ రాజాజీ మార్గ్ లోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే నీలం మధును ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. బీసీల సంక్షేమం, రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులు, రానున్న రోజుల్లో పార్టీ, ప్రభుత్వ అవకాశాలపై చాలా సేపు ఆయన మాట్లాడారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్తూ ప్రజలతో మమేకం కావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి నాయకుడికి పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నీలం మధు ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆశీస్సులు తీసుకొని ధన్యవాదాలు తెలిపారు.

## సంగారెడ్డి పట్టణం లోని ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన తూర్పు భరత్ సాయి రెడ్డి!

- ఈనెల 15న జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు
- సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు



టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15న ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ మైదానం వేదికగా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయిరెడ్డి మిలాద్ మైదానం వద్దకు వచ్చారు. ఇఫ్తార్ విందుకోసం జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హఫీజ్ తో కలిసి ఇఫ్తార్ విందుకోసం కొనసాగుతున్న పనులను చూశారు. వేల సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరుకానుండటంతో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా భారీ స్థాయిలో ఇఫ్తార్ విందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే దాదాపుగా పనులు పూర్తికావొచ్చాయి. ఈ పనులన్నింటినీ భరత్ సాయి రెడ్డి దగ్గర ఉండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నేతలు బబ్బు, తాహేర్, ఆరిఫ్, మొయిజ్, నవాజ్, ఫయాజ్, ఆమీన్, ఫైజ్, నదీమ్, బాబా, అన్వర్, కౌసర్, షఫీ, యాదుల్ల, యావర్, అఫ్సర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# బీడీ యాజమాన్యం సంఘం కు బిఎల్ టీయూ, డిమాండ్ నోటీసు..



తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ టేకేదార్ కు కమిషన్ రెటు తోపాటు ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, బీడీ యాజమాన్యం సంఘం కు బిఎల్ టీయూ, డిమాండ్ నోటీసు. తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, బిఎల్ టీయూ ఆద్వర్యంలో శుక్రవారం నిజామాబాదు జిల్లా కేంద్రం లో బీడీ యాజమాన్యం సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తమ్ముడు, ప్రకాష్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మేంద్ర గాందీ కి,డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది, అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షుడు, బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీ,తిరుపతి గౌడ్,మాట్లాడుతూ. పెరుగుతున్న ధరలకును తట్టుకోవడం కోసం బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ టేకేదార్లకు ప్రతి రెండు సంవత్సరాల కు ఒక్కసారి బీడీ యాజమాన్యం టేకేదార్లకు కమిషన్ రెటు పేంచవల్సింది,కిందటి 2024,సంవత్సరం ఒప్పందం తేదీ-31-03-2026, నాటికి ముగుస్తుంది, అందుకాని,నూతన కమిషన్ రెటు ఒప్పందం, బీడీ కార్మికులకు వెయ్యి బీడిలకు ఇస్తున్న వేతనం లో ,20%పెంచి ఇవ్వాలని, బీడీ కార్మికులుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ ల్లో కరువు భత్యం, విడిఎ,పెరినట్లు, టేకేదార్లకు కమిషన్ రెటు పెంచి ఇవ్వాలని, బీడీ టేకేదార్లకు, పి,యప్,ఇ,యస్,ఐ, సౌకర్యం కల్పించాలని, నేల రోజు లకు సరిపోయే ఆకు ఇవ్వాలని, అకు మర్జిన్ 100,గ్రాము లకు పెంచాలని, లేబర్ లైసన్ ఖర్చులు బీడీ యాజమాన్యం బారించాలని,డిపాజిట్ బ్యాంకు లో టేకేదార్ పై పిక్స్ చేయాలని, గతంలో మా యూనియన్ లో చేసుకున్న ఒప్పందం ప్రకారం కొన్ని బీడీ యాజమాన్యంవారు,3,రూ,ల,నుండి,12 ,రూ,ల వరకు తక్కువ ఇస్తున్నారు, బకాయి లతో సహా ఇప్పించాలని, తదితర డిమాండ్ల తోకూడిన నోటీసు ఇవ్వడం జరిగింది, త్వరలోనే బీడీ సేట్లతో మాట్లాడి,చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేస్తామని,బీడీ యాజమాన్యం అధ్యక్షుడు ప్రకాష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మేంద్ర గాందీ హమి ఇచ్చారు,ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షుడు, బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీ,తిరుపతి గౌడ్,నిజామాబాదు జిల్లా టేకేదార్ యూనియన్ నాయకులు, మారుతి, ప్రభాకర్, రమేష్, లక్షన్,చిన్న గాంగాదర్,రమేష్ గౌడ్,సత్యం, సతిష్,ఆత్మరాములు, ప్రవిణ్,సాయి, కామారెడ్డి, అధ్యక్షుడు, యం,బాస్కర్, జిల్లానాయకులు,యస్,రాంచేంద్రం,రాజ ాశేఖర్,నరేందర్,బాల్ రాజు,శ్రీ నివాస్,సిద్దిపేట జిల్లా నాయకులు, రాజు,పరమేశ్వర్, సిరిసిల్ల జిల్లా నాయకులు,రమేష్,జగిత్యాల జిల్లా నాయకులు,నారాయణ, నిర్మల్ జిల్లా నాయకులు, రాజేశ్వర్,దినేష్, పరమేశ్వర్ బిఎల్ టీయూ జిల్లా నాయకులు, జగదీష్, సైయ్యద్,వేణు తదితరులతో పాటు, నిజామాబాదు, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, నిర్మల్, జగిత్యాల తదితర జిల్లా ల బీడీ టేకేదార్లు పాల్గొన్నారు,

9

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం..



కామారెడ్డి ప్రభుత్వ ఏరియా జనరల్ హాస్పిటల్లో నవజాత శిశువుల కొరకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జడ్జి నాగరాణి, ఆర్డీవో వీణ, ఎమ్మార్వో హిమా బిందు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా నవజత చిన్నారుల తల్లులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి నాగరాణి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో నవజత శిశువుల కొరకు కిట్లను అందించినందుకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ వారిని అభినందిస్తున్నాను అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవజాత శిశువుల కొరకు 16 వందల రూపాయలు గల 40 కిట్లను వారి తల్లులకు అందజేయడం జరిగిందని, ఇటి అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా జడ్జి నాగరాణి కి, సూపరిండెంట్ వెంకటేశ్వర్ల కి ఆర్డిఓ వీణ కి, ఎమ్మార్వో హిమా బిందు కి, ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ గుప్తా, కోశాధికారి కస్వ వెంకటేష్ గుప్తా, మహిళా విభాగం అధ్యక్షుడు నీల రజిని, కార్యదర్శి చిలువేరి శ్రీదేవి, కోశాధికారి గజవాడ అన్నపూర్ణ, యువజన నాయకులు ఈశ్వర్ గుప్తా చరణ్, ప్రవీణ్, నికిల్ ఐవిఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

10

# టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. అనంతరం సదాశివ నగర్ క్రుప్రియల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, ఈరోజు సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డి.ఎల్.పి.ఓ. శ్రీనివాస్, ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత,పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశు భ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సూపర్డెంట్ డాక్టర్ రమేష్ ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవ గర్జన



మాదిగ సామాజిక వర్గ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం కాకినాడ ధర్నా చౌక్ నేడు గర్జించింది."మార్చి 13వ తేదీన, కాకినాడ ధర్నా చౌక్ వేదికగా 'మాదిగల ఆత్మగౌరవ గర్జన' భారీ బహిరంగ సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఎస్.పి నేతలు బుంగా సంజయ్ మాదిగ, పేరూపొగు వెంకటేశ్వరరావు మాదిగ, దాసరి సువర్ణ రాజు మాదిగ, మరియు ఊసురిపాటి బ్రహ్మయ్య మాదిగ విచ్చేశారు.?సభ ప్రారంభంలో నేతలందరూ కలిసి దివంగత నాయకులు కర్నూల్ టి.ఎమ్. రమేష్ మాదిగ, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.?అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడిన నాయకులు ప్రభుత్వం ముందు ప్రధానంగా మూడు డిమాండ్లను ఉంచారు:?ఎక్స్‌గ్రేషియా: టి.ఎమ్. రమేష్ మాదిగ కుటుంబానికి తక్షణమే ఒక కోటి రూపాయల భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.?ప్రభుత్వ ఉద్యోగం: బాధిత కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలి.?ఫాస్ట్ ట్రాక్ కోర్టు: ఈ కేసులో నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి.?మాదిగల ఆత్మగౌరవం దెబ్బతింటే ఊరుకునేది లేదని, ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు."

# అసంఘటిత కార్మికులకు పెన్షన్ పథకం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - ఫిబ్రవరి 13- ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ పథకం కింద ప్రతి కార్మికులకు ప్రతినెల 3000 రూపాయలు జీవితకాలం పెన్షన్ పొందే అవకాశం వచ్చిందని భద్రాచలం లేబర్ ఆఫీసర్ అంబటి ఏసు పాదం లేబర్ కార్యాలయంలో కార్మికులకు అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ అసంఘటిత కార్మికులకు అదే విధంగా చిరు వ్యాపారులకు పెన్షన్ పథకం కార్మికులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వారు ఈ పథకంలో చేరి 60 సంవత్సరాలు తర్వాత 3000 రూపాయలు జీవితకాలం పెన్షన్ పొందే అవకాశం ఉందన్నారు. పథకాలకు అర్హులైన వారు ఆదాయ పన్ను పరిధిలోకి రానివారు, నెలసరి ఆదాయం 15000 లోపు ఉన్న అసంఘటిత కార్మికులు, ఈఎస్ఐ ఈపీఎఫ్ సదుపాయం లేని వారు, డ్రైవర్లు క్లీనర్లు కండక్టర్లు, డ్వాక్రా ఆశా వర్కర్లు విద్యా వాలంటీర్లు అంగనవాడి మధ్యాహ్న భోజన కార్మికులు, దుకాణాల్లో, సంస్థల్లో పని చేసేవారు వీరందరూ అర్హులని ఆయన తెలిపారు. ఈ పథకంలో చేరాలంటే మీసేవ ద్వారా చేరాలి, ఆధార్ కార్డ్ జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ మొదటి పేజీ జిరాక్స్ మొబైల్ నెంబర్ ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల ప్రీమియం నెలకు 55 రూపాయల నుండి 200 వరకు వారు వయసును బట్టి సభ్యుడు కట్టిన చందాకు సమానంగా కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని లేబర్ ఆఫీసర్ చేసిన ఎస్ పాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ కార్యాలయం సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# టెక్రియాల్ చెరువు వద్ద పారిశుద్ధ్య పనులలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్..

-ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

-వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి స్వామి



99 రోజుల ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజాపాలన అనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, అభివృద్ధి లక్ష్యంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం అని, దీనిని అందరూ క్షేత్ర స్థాయిలో సంపూర్ణంగా పని చేసి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతీ ఏటా వినాయక నిమజ్జనం ఘనంగా జరిగే ప్రాంతం టెక్రియాల్ చెరువు అని, నిమజ్జనం అనంతరం విగ్రహాల యొక్క పీచు పదార్థాలు, స్టాండ్‌లు అలాగే ఉండిపోతున్నాయని ఆమె గుర్తు చేశారు. వాటిని ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని, చెరువు ప్రాంతం ఎల్లప్పుడూ సందర్శకులకు ఆహ్లాదకరంగా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఆర్డీఓ వీణ, వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, స్థానిక 13వ వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి లలిత చిట్టిబాబులతో పాటు ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

